వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 1 | సంపుటి : 319 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | మే 2025 | వెల : రూ 10/-



## దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

- ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104
- గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా
- కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్,

**న్యూఢిల్లీ,**
దేశంలో కరోనా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104కు చేరింది. అక్కడ గడిచిన వారం రోజుల్లోనే ఏకంగా 99 మంది కరోనా -మిగతా 3 లో

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు



**గాంధీనగర్,**
భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో -మిగతా 3 లో






# త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు

- మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఓకే
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి



**న్యూఢిల్లీ,**
ఒకటెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు. -మిగతా 3 లో



### తెలంగాణలోకి ప్రవేశించిన

## నైరుతి రుతుపవనాలు

- అంచనా వేసిన సమయానికి కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు
- ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా

**హైదరాబాద్**
తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికి కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చాయని తెలిపింది. ఏపీలోని నెల్లూరు కావాలి, తెలంగాణలోని మహబూబ్‌నగర్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని.. మరో రెండురోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నైరుతి -మిగతా 3 లో

### ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో

# మనదే విజయం

### ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం




- దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారు
- గద్వాల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**హైదరాబాద్**
తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా -మిగతా 3 లో



## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

- కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని కేసీఆర్ అన్నారు
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డీప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్,**
కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను -మిగతా 3 లో



## కవిత లేఖ ఎఫెక్ట్

- బీజేపీపై విమర్శలకు దిగిన కేటీఆర్
- చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్

**హైదరాబాద్,**
బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి -మిగతా 3 లో




## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**హైదరాబాద్,**
అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ - ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని -మిగతా 3 లో

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం



- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**న్యూఢిల్లీ,**
కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ -మిగతా 3 లో

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,**
అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే -మిగతా 3 లో



# దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

## ఒక్క కేరళలోనే..!



**న్యూఢిల్లీ, మే 26- ప్రజా స్వేచ్ఛ**

దేశంలో కరోనా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104కు చేరింది. అక్కడ గడిచిన వారం రోజుల్లోనే ఏకంగా 99 మంది కరోనా బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. ఇక కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. ఇవాళ దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009 ఉంది. అయితే గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా సోకింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ మధ్య ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలిపారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో వైరస్ తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా బీహార్‌లో తొలి కేసు నమోదైంది. అయితే కరోనా కేసులు నమోదవుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది

# పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

## ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ




**న్యూఢిల్లీ, మే 26- ప్రజా స్వేచ్ఛ**

పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# సీఏపీఎఫ్‌ల్లో ఐపీఎస్ పోస్టింగులను తగ్గించండి

## - సుప్రీం ఆదేశాలు



**న్యూఢిల్లీ: మే 26- ప్రజా స్వేచ్ఛ**

పోలీసు అధికారుల్లో మనోధైర్యాన్ని పెంపొందించేందుకు గానూ కేంద్ర సాయుధ పోలీసు బలగాల్లో (సీఏపీఎఫ్) ఐపీఎస్ పోస్టింగ్‌లను తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సీఏపీఎఫ్‌ల్లో ఇనస్పెక్టర్ జనరల్ ర్యాంక్ వరకు ఐపీఎస్ అధికారుల డిప్యుటేషన్‌ను రాబోయే రెండేండ్లలో గణనీయంగా తగ్గించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. తద్వారా కేడర్ అధికారులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొంది. ఈమేరకు మే 23న జస్టిస్ అభరు ఎస్.ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ ఉత్తర్వులను వెలువరించింది. సీఏపీఎఫ్‌ల్లో కేడర్ అధికారుల ప్రమోషన్లలో జాప్యం జరగడంతో అది వారి మానసిక, నైతిక పరిస్థితులపై ప్రతికూల ప్రభావాన్ని చూపగలదని హెచ్చరించింది.

# ముంబయిలో భారీ వర్షాలు..

## 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!



**న్యూఢిల్లీ, మే 26- ప్రజా స్వేచ్ఛ**

ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది. రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విఖ్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి. కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, చించ్పోక్లి, దాదర్ స్టేషన్ వంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. సెంట్రల్ రైల్వే హార్బర్ లైన్‌లోని వడాలా రోడ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సబర్బన్ రైలు సర్వీసులు ఉదయం 10.25 గంటల నుంచి నిలిచిపోయాయి. వర్షం కారణంగా దృశ్యమానత తగ్గిందని.. ఫలితంగా ట్రాఫిక్ నెమ్మదించిందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సముద్రంలో అలలు 4.75 మీటర్లకు పెరగవచ్చని బీఎంసీ పేర్కొంది. సాయంత్రం 5.18 గంటలకు 1.63 మీటర్లు, మంగళవారం ఉదయం 5.21 గంటలకు 0.04 మీటర్ల వరకు అలలు పెరిగే అవకాశం పేర్కొంది.

# బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

## యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు



**న్యూఢిల్లీ, మే 26- ప్రజా స్వేచ్ఛ**

మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

# ప్రభాకర్‌రావుకు యూఎస్ కోర్టు షాక్

## - రాజకీయ ఆశ్రయమివ్వాలనే వినతికి నిరాకరణ



**హైదరాబాద్ మే 26- ప్రజా స్వేచ్ఛ**

అమెరికాలో ఉన్న రాష్ట్ర ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావుకు అమెరికా కోర్టు షాక్ ఇచ్చింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలకమైన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్న విషయం విదితమే. కాగా, తనకు యూఎస్‌లో రాజకీయ ఆశ్రయమివ్వాలని కోరుతూ అక్కడి కోర్టులో పెట్టుకున్న పిటిషన్‌కు ఎదురుదెబ్బ తగలింది. ప్రభాకర్‌రావుకు రాజకీయ ఆశ్రయమివ్వటానికి నిరాకరిస్తూ అమెరికాలోని కిందిస్థాయి కోర్టు ఆదేశించింది. దీంతో ప్రభాకర్‌రావు తప్పనిసరిగా భారత్‌కు రావాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని ఇక్కడి పోలీసు ఉన్నతాధికార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఇప్పటికే నాంపల్లి కోర్టు తమ ఎదుట హాజరు కావాలంటూ ఈ నెల 31వ తేదీని గడువుగా విధించింది.

# పుతిన్‌కు ఏమైంది?.. పిచ్చి పట్టిందా?: డోనాల్డ్ ట్రంప్



**న్యూయార్క్ మే 26- ప్రజా స్వేచ్ఛ**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఉక్రెయిన్‌పై భీకర స్థాయిలో రష్యా తన డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి చేసింది. ఈ నేపథ్యంలో మీడియాతో ట్రంప్ స్పందిస్తూ.. పుతిన్ అనుసరిస్తున్న విధానాల పట్ల అసంతృప్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. అతనికి ఏమైంది? అనేక మంది ప్రాణాలు బలి తీసుకుంటున్నాడు.. పుతిన్‌కు పిచ్చి పట్టిందా అని ట్రంప్ ఫైర్ అయ్యారు. ఏ కారణం లేకుండానే రష్యా దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు. గత వారం రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడుల్ని ఉధృతం చేసింది. సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను రష్యా తన భూభాగంలోనే అడ్డుకున్నది. కుర్స్క్ ప్రాంతంలో పర్యటిస్తున్న సమయంలో అధ్యక్షుడు పుతిన్ హెలికాప్టర్ చుట్టూ డ్రోన్ దాడి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి బదులుగానే రష్యా మిలిటరీ.. ఉక్రెయిన్‌పై అటాక్ చేసింది. కీవ్‌లో ఉన్న డ్రోన్, మిస్సైల్ ప్రొడక్షన్ ప్లాంట్‌పై దాడి చేశారు. ఆదివారం రష్యా జరిపిన డ్రోన్ దాడిలో 12 మంది మృతిచెందారు. సుమారు 367 డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా అటాక్ చేసింది. డ్రోన్లు, మిస్సైళ్ల దాడి సయమంలో ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్లు మోగాయి. న్యూజెర్సీలో రిపోర్టర్లతో మాట్లాడుతూ.. చాన్నాళ్ల నుంచి పుతిన్ తెలుసు అని, నగరాలు, ప్రజలపై రాకెట్లను వదులుతున్నాడని, దీన్ని ఇష్టపడడం లేదని ట్రంప్ తెలిపారు. పుతిన్ క్రేజీగా మారినట్లు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రుత్‌లో పేర్కొన్నారు.

# గాజాపై ఇజ్రాయిల్ దాడులు

## - 52 మంది మృతి



**గాజాస్ట్రిప్ మే 26- ప్రజా స్వేచ్ఛ**

పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడుల్లో 52 మంది మరణించారు. వీరిలో 36 మంది పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారే. నిద్రలో ఉండగానే వీరంతా ఇజ్రాయిల్ దాడుల్లో కన్నుమూశారు. గాజా నగరంలో దరాజ్‌లోని పాఠశాలపై జరిగిన దాడిలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి నుంచి ఇజ్రాయిల్ తన దాడులను మరింత ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. అలాగే దాదాపు 3 మూడు నెలలుగా గాజాలోకి ఆహారం, మందులు, ఇంధనం.. వంటి అనేక ఇతర వస్తువులు ప్రవేశించకుండా అడ్డుకున్న ఇజ్రాయిల్ ఇటీవలే వాటి రవాణాకు అనుమతించింది. అంతర్జాతీయ సంస్థలు, సహాయ బృందాలు గాజాలో కరువు గురించి హెచ్చరించడంతో ఇజ్రాయిల్ తప్పనిసరిగా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే గాజాలోకి వస్తున్న ఈ సహాయం ఇక్కడి అవసరాలకు సరిపోదని సంస్థలు చెబుతున్నాయి. కాగా, గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుని, ఇక్కడ ఉన్న 2 మిలియన్లకు పైగా ప్రజల్ని బలవంతంగా వలస వెళ్లేవిధంగా చేసే ఉద్దేశంతోనే ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తుంది. ఇప్పటికే గాజాలోని అనేక ప్రాంతాలను ఇజ్రాయిల్ నాశనం చేసింది. దాదాపు 90 శాతం ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటి వరకూ 54వేల మంది పాలస్తీనీయులు మరణించారు.

www.prajaswecha.com ప్రజా స్వేచ్ఛ PRAJA SWECHA

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజి తరువాయి)

ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్–అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్–దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు–, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు– చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్–అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ– పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు. అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు– పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు– చేస్తున్నాం. రాష్ట్రంలో ఇళ్లులేని కుటు–ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

## అందాల పోటీలకు 200 కోట్లు

(మొదటి పేజి తరువాయి)

హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ– కోసం రూ.4 వేల కోట్లు– ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు– ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

(మొదటి పేజి తరువాయి)

సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయింపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీని కూడా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

(మొదటి పేజి తరువాయి)

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్–ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు.

సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు– రిజిస్ట్రేషన్ పక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

## దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

(మొదటి పేజి తరువాయి)

బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. ఇక కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009 ఉంది. అయితే గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా సోకింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ మధ్య ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్–19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలిపారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్ కోవ్–2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో వైరస్ తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా బీహార్‌లో తొలి కేసు నమోదైంది. అయితే కరోనా కేసులు నమోదవుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.

## త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు

(మొదటి పేజి తరువాయి)

సతీసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు– తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ– అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు–ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ– ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

### తెలంగాణలోకి ప్రవేశించిన

## నైరుతి రుతుపవనాలు

(మొదటి పేజి తరువాయి)

రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ రెండోవారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. కానీ, ఈ చాలాముందస్తుగానే ప్రవేశించాయి. తెలంగాణలో ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. గతవారం నుంచి రాష్ట్టవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే ఐదురోజులు రాష్ట్టవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణకేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, ఎల్లో జారీ చేసింది.

## కవిత లేఖ ఎఫెక్ట్

(మొదటి పేజి తరువాయి)

కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు– చేయాలనుకుంటు–న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# సంపాదకీయం

## ధాన్యం కొనుగోళ్లు మిథ్య !

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని కోరుతున్నారు. నిజానికి ఏటా కనిపించే సమస్యలే. కానీ పక్కాగా చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. మిల్లర్లు, దళారులు,ప్రభుత్వ అధికారులు అందరూ రైతు దోపిడీలో భాగస్వాములే కావడం దారుణం.

# 2న పంచాయతీ ఎన్నికలపై ప్రకటన?..
# ఆలస్యమైతే కాంగ్రెస్‌కు మరింత నష్టం!

-ఉన్నతాధికారులతో సీఎం భేటీ
-ఎన్నికల నిర్వహణపై సమాలోచన
-సన్నబియ్యం,
రేషన్‌కార్డులు, రాజీవ్ యువవికాసంపైనే ఆశలు
-ఆలస్యమైతే ఇంకా నష్టమనే భయం




హైదరాబాద్ మే 26- ప్రజా స్వేచ్ఛ
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వ పెద్దలు కీలక ప్రకటన చేయనున్నట్టు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటన చేసే అవకాశం ఉన్నట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఆ తర్వాత జూన్ 5లోగా స్టేట్ ఎలక్షన్ కమిషన్ (ఎస్‌ఈసీ) నుంచి ఈ మే రకు ప్రకటన రావచ్చని పేర్కొన్నాయి. రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్) కమిషనర్ సృజన, ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ప్రస్తావనకు వచ్చినట్టు తెలిసింది. పంచాయతీ ఎన్నికలు జరపాలని ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్నదని సీఎం తెలుపగా, ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేసి ఉంచామని అధికారులు చెప్పినట్టు సమాచారం. బ్యాలెట్ పేపర్లు సైతం ముద్రించి సిద్ధంగా ఉంచామని చెప్పినట్టు తెలిసింది. సీఎంతో భేటీ అనంతరం తొలిసారిగా కమిషనర్ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఇతర ముఖ్య అధికారులతో మాట్లాడినట్టు అధికారవర్గాలు సైతం వెల్లడించాయి. ఏ సమయంలోనైనా ఎన్నికల నోటిఫికేషన్ వెలువడవచ్చని, సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించినట్టు తెలిపాయి.

**ఆలస్యమైతే మరింత నష్టం**

రాష్ట్రంలో స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ముగిసి ఏడాది దాటిపోయింది. కేంద్రం, 15వ ఫైనాన్స్ నిధులు రాక గ్రామాల్లో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన నిలిచింది. పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసి 15 నెలలు దాటింది. అయినా, ఎన్నికలు నిర్వహించకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామీణ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇంకా ఆలస్యమైతే మరింత నష్టం జరిగే అవకాశం ఉంటుందని ప్రభుత్వ పెద్దలకు ఫీడ్‌బ్యాక్ అందింది. ఫలితాలు ఎలా వచ్చినా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సైతం ప్రభుత్వ పెద్దల వద్ద మొరపెట్టుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తే ప్రజలు తమ సమస్యలను స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్తారని, తమపై కాస్త ఒత్తిడి తగ్గుతుందని భావిస్తున్నారు. వెంటనే ఎన్నికలకు వెళ్లాలని కొందరు ఎమ్మెల్యేలు ఒత్తిడి కూడా తీసుకొస్తున్నట్టు తెలిసింది. సన్నబియ్యం, రేషన్‌కార్డుల పంపిణీ, యువవికాసం వంటి పథకాల అమలు అంశం కలిసి వస్తుందని కూడా హస్తం నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఆ పథకాలపై ఇంటింటా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సీఎం, డిప్యూటీ సీఎం పలు సూచనలు ఇచ్చారు.



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# రాష్ట్రంలో మూడ్రోజులు భారీ వర్షాలు..!!

- పలు జిల్లాలకు ఎల్లో హెచ్చరిక- చురుగ్గా నైరుతి రుతుపవనాలు
- కేరళ, గోవా మొత్తం విస్తరణ
- కర్నాటక, మహారాష్ట్ర, ఈశాన్య రాష్ట్రాల్లో కొంత మేర వ్యాప్తి




హైదరాబాద్ మే 26- ప్రజా స్వేచ్ఛ
రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీల మేర తగ్గే సూచనలున్నట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 200 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. సోమవారం నాడు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్నగర్ జిల్లాల్లో, మంగళవారం నాడు భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో, 28న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులు వీచే అవకాశముంది. హైదరాబాద్లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయి. నైరుతి రుతుపవనాలు చురుగ్గా ముందుకు సాగుతూ విస్తరిస్తున్నాయి. కర్నాటకలోని మరికొన్ని ప్రాంతాలకు, గోవా అంతటా, మహారాష్ట్ర, మణిపూర్, నాగాలాండ్, మిజోరంలోని కొన్ని ప్రాంతాలకు, బంగాళాఖాతంలోని పలు ప్రాంతాలకు వ్యాప్తిచెందాయి.

అత్యధిక వర్షం కురిసిన ప్రాంతాలు
మాటూరు (నల్లగొండ) 4.5 సెంటీమీటర్లు
రాజంపేట(యాదాద్రి భువనగిరి) 4.2 సెంటీమీటర్లు
ముల్కచర్ల(నల్లగొండ) 3.3 సెంటీమీటర్లు
పాముకుంట(యాద్రాద్రి భువనగిరి) 3.1 సెంటీమీటర్లు
రాజాపూర్(మహబూబ్నగర్) 3.0 సెంటీమీటర్లు



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

# కేసీఆర్ ఎవ్వరినీ సరిగా నమ్మరు

-నమ్మిన వారినీ ఎక్కువ కాలం ఉండనీయరు
-కవిత విషయంలో ఎక్కడో తేడా వచ్చింది: ఈటెల





హైదరాబాద్ మే 26- ప్రజా స్వేచ్ఛ
బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. గులాబీ పార్టీలో ఏం జరుగుతుందో అనే ఉత్కంఠ రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ఒకరిపై నెగటివ్ అభిప్రాయం పెంచుకుంటే ఇక ఆయనను ఒప్పించటం అసాధ్యమని అన్నారు. కవిత విషయం లోనూ ఇదే జరిగింది అని భావిస్తున్నట్లు తెలిపారు. కేసీఆర్ తనకు తాను చక్రవర్తిలా భావిస్తారు. ఆయనను ఎవరు ప్రశ్నించకూడదు, విమర్శించకూడదు. ఆయన మాటే శాసనం, అని ఈటల వ్యాఖ్యానించారు. 20 ఏళ్ల పాటు కేసీఆర్‌తో పనిచేసిన అనుభవంతో మాట్లాడుతూ, అయన పక్కన ఉండటం అంటే పూర్తిగా ఆయన్ని అనుసరించాల్సిందే. ఆయన్ను విమర్శించినవారిని ఆయన సహించరు. అతని పాలన రాచరికపు ధోరణిలో సాగుతుందని ఆరోపించారు. కేసీఆర్ నమ్మినవారినే అవసరమైనప్పుడు వాడుకుని తరువాత వదిలేస్తారని, ఇదే ఆయన రాజకీయం కుదించడానికి కారణమైందన్నారు. కవిత విషయంలో కుటుంబంలో ఏదో తేడా వచ్చి ఉండొచ్చని, మళ్లీ కలవడానికి అవకాశం లేదని ఈటల స్పష్టం చేశారు. ఈటల తనను కేసీఆర్ ఎందుకు దూరం చేసుకున్నారన్న అంశంపై మాట్లాడుతూ, ఎవరో చెప్పిన మాటలపై నమ్మకంతోనే ఆయన నన్ను పక్కన పెట్టారు. ఇదే విధంగా హరీశ్ రావుతోనూ 2016 నుంచే ఇబ్బందులు నడుస్తున్నాయని అన్నారు. హరీశ్ రావు బీజేపీతో టచ్‌లో ఉన్నారని వస్తున్న ప్రచారాన్ని ఖండిస్తూ, అయన మాతో టచ్‌లో లేరని స్పష్టం చేశారు.

# అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయండి

## -కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి



ప్రజా స్వేచ్ఛ మే 26 మదనాపూర్

వనపర్తి జిల్లా,మదనాపురం మండలంలోని,ఎర్రగట్టు నుండి అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ పౌరమ్ మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్ అధ్వర్యంలో గ్రామ యువకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కావలి అశోక్ కుమార్ మాట్లాడుతూ అజ్జకొల్లి గ్రామ ప్రజలు మదనాపూర్ మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగాలంటే రహదారి అధ్వానంగా తయారైందని, తక్షణమే మరమ్మతులు చేయించాలని అజ్జ కొల్లి గ్రామ యువకులు కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది.గ్రామ ప్రజలు,మండల,జిల్లా కేంద్రానికి,తరచుగా రవాణా చేయాల్సి వస్తున్నప్పుడల్లా రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణీ స్త్రీలకు,వృద్ధులను చికిత్సల కోసం తీసుకెళ్తున్నప్పుడు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు.గ్రామ ప్రజల రవాణ కోసం యువకులం కలిసి 5కిలో మీటర్ల వరకు గుంతలను మట్టితో పూడ్చి రోడ్డును ప్రస్తుతానికి సరి చేశామన్నారు.ప్రస్తుతం వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో అట్టి రోడ్డు కూడా పూర్తిగా దెబ్బ తింటుందని, వ్యవసాయానికి పేరు గాంచిన అజ్జకోలు గ్రామానికి బీటీ లేకపోవడం వల్ల ప్రజలు సైతం అవేదన చెందుతున్నారన్నారు. అధికారులు చొరవ చూపి అందరి శ్రేయస్సు కోసం ఎర్రగట్టు నుండి అజ్జకోలు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కుర్వ విష్ణు, షేక్ అశోక్,మొగిలి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ఉన్న డ్రైనేజీ పై ఉన్న పై కప్పును పునర్నిర్మించాలి

-ఎస్సీ కాలనీ,యువకులు.

-పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత



ప్రజా స్వేచ్ఛ మే 26 అడ్డాకుల

అడ్డాకుల మండల కేంద్రంలోని ఏడో వార్డు కాలనీ రోడ్డు నుంచి నేషనల్ హైవే 44 కి గల, సర్వీస్ రోడ్డుని కలుపుకొని ఉన్న,మలుపు దగ్గర అండర్ డ్రైనేజీ శిధిలావస్థలో ఉంది. దాని పైన ఉన్న రోడ్డు,రోజు రోజుకి కూలిపోవడం జరుగుతుంది,ఆ యొక్క రోడ్డు ఎమ్మార్వో,ఎంపీడీఓ, కార్యాలయాలకు గవర్నమెంట్ హాస్పిటల్ కి గాని,ప్రభుత్వ కార్యాలయాలకు,వెళ్లే ప్రధానమైన రోడ్డు.అడ్డాకులకు సంబంధించిన అంబులెన్స్ కూడా అత్యవసర సమయాల్లో అదే రోడ్డుపై వెళ్తుంది అటువంటి రోడ్డు ఈరోజు శిధిలావస్థకు చేరింది.ఇప్పుడు వర్షాకాలం రాబోతుంది కనుక ఆ డ్రైనేజీ పై ఉన్న రోడ్డు మరింత కూలిపోయే అవకాశం ఉంది. అంబులెన్స్,గానీ మరీ ఇతర ద్విచక్ర వాహనదారులు,గాని ఆ టర్నింగ్ లో పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఈ విషయంపై ఎస్సీ కాలనీకి సంబంధించిన యువకులు పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందించి,వెంటనే ఆ డ్రైనేజీపై బ్రిడ్జి నిర్మించి కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డాకుల ఎస్సీ కాలనీ యువకులుపాతిరి ప్రసాద్ బి.ఎస్.పి పార్టీ మండల అధ్యక్షులు.

మునగల శెట్టి బాలరాజు కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు. మునగల సుదర్శన్ సామాజిక కార్యకర్త.మునగల మనోహార్ కెవిపిఎస్ జిల్లా నాయకులు.పాతిరి నాగవర్ధన్ మండల కోశాధికారి(ఆర్ టి ఐ).మునగల సునీల్ టిఆర్ఎస్ కార్యకర్త,ఎస్సీ కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాల రద్దు

## ఎర్ర అఖిల్ కుమార్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు



ప్రజా స్వేచ్ఛమే 26సూర్యాపేట

అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాలను రద్దు చేయడం అని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బాల,బాలికల 12 ఇంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు మూసివేతను విరమించుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 1985 సంవత్సరం నుండి నేటి వరకు ఇంగ్లీష్ మీడియంలో దళిత విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎన్నో అవకాశాలు అందించడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ హయాంలో 12 సాంఘిక సంక్షేమ బాల, బాలికల గురుకుల కళాశాల ఇంటర్ విద్యను దళిత విద్యార్థులకు దూరం చేయడం దుర్మార్గమన్నారు.ఈ 12 గురుకులాలలో నాలుగు బాలురకు సంబంధించినవి ఎనిమిది బాలికలకు సంబంధించిన గురుకులాలు ఉన్నాయన్నారు.12 గురుకులాలు మూసివేత వలన ఒక్కో గురుకులంలో 160 మంది చొప్పున విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 200మంది ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందన్నారు ఈ విధంగా దళిత విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరేత్తినట్లు వ్యవరించడం సిగ్గుచేటన్నారు.

**ఇదేనా దళిత విద్యార్థులు కలలుగన్న తెలంగాణ,,,,?**

విద్యను దూరం చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. వెంటనే గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన కళాశాల మూసివేత విరమించుకుని రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు,టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది నియమించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్,వివేక్, సన్నీ,సాయి, మాతంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను కలిసి అభినందించిన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్



ప్రజా స్వేచ్ఛ మే 26 రామన్నపేట

నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం జన్మదిన సందర్భంగా యువనాయకులు వేముల విపుల్ కుమార్ ఆధ్వర్యంలో నకిరేకల్ వేదికగా నిర్వహిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి వేములాస్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం అయిన నేపథ్యంలో సోమవారం రామన్నపేట యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్ కుమార్ క్రీడాకారులను కలిసి అభినందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్,వివిధ మండలాల నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# పోచారం మున్సిపాలిటీ తై - బజార్ వేలం పాట

తై బి బజారును వేలం పాటతో కైవసం చేసుకున్న కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్





ప్రజా స్వేచ్ఛ మే 26 పోచారం మున్సిపాలిటీ

మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి ఆధ్వర్యంలో తై - బజారుకు తేదీ 26మే2025 సోమవారం ఉదయం 11 గంటలకు వేలంపాట నిర్వహించారు.ఈ వేలం పాటలో తై బజారును చేజిక్కించు కోవడం కోసం పలువురు వ్యాపారు పోటీపడ్డారు పోటా పోటీగా వేలంపాట కొనసాగింది పాత మున్సిపాలిటీ పరిధి గాను 16,77000(పదహారు లక్షల దెబ్బతి ఏడు వేల రూపాయలు) కొత్తగా పోచారం మున్సిపాలిలో విలీనం అయిన 5 గ్రామాలకు గాను 800000(ఎనిమిది లక్షల రూపాయలకు) పాట పాడి కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ రెండిటిని దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో దాదాపు తొమ్మిది మంది వ్యాపారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పోచారం మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి తో పాటు మేనేజర్ లు కే నిర్మల టి అశోక్ ఆర్ ఓ కిరణ్ కుమార్ ఆర్ ఐ సాయిరాజు,పోటీదారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : ప్రధానోపాధ్యాయురాలు సుధారాణి






ప్రజా స్వేచ్ఛ మే 26 రామన్నపేట ప్రతినిధి

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని రామన్నపేట మండలంలోని పల్లివాడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాచకొండ సుధారాణి అన్నారు.గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ వద్ద పీ.టీ.ఎమ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా హెచ్ ఎమ్ సుధారాణి మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్య పుస్తకాలు, నోటుపుస్తకాలు యూనిఫాం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. యోగా,కరాటే,ఆటపాటల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని మానసికంగా, శారీరకంగా పిల్లలు అభివృద్ధి చెందాలంటే మరియు తమ పిల్లల మంచి భవిష్యత్తుకు గట్టి పునాది ఉండాలంటే తమ పిల్లలను మన ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్,అంగన్ వాడీ టీచర్లు టి.సంధ్యారాణి,ఈ. ధనమ్మ,నర్సింహ, తల్లిదండ్రులు,విద్యారులు పాల్గొన్నారు.

# మల్లిఖార్జున అప్పాజీ స్వామి ఆశీస్సులను పొందిన ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ కుమార్



ప్రజా స్వేచ్ఛ మే 26 శేరిలింగంపల్లి ప్రతినిధి

శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ , ఆంధ్రప్రభ పత్రిక శేరిలింగంపల్లి జోన్ ఇంచార్జ్ హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ నివాసం కి విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మల్లిఖార్జున అప్పాజీ స్వామి ని శేరిలింగంపల్లి ఆంధ్ర జ్యోతి దినపత్రిక పోటో గ్రాఫర్ కుమార్ స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఆర్.కుమార్ మాట్లాడుతూ స్వామి వారిని కలిసి ఆశీర్వాదం తీసుకోవడం ఆనందం కలిగించింది అని ధార్మిక సేవలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొండా విజయ్ నివాసం కి రావడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు.

# మహంకాళి అమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ



**మే 26- ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి**
మియపూర్ విలేజ్ లో ఉన్నటువంటి గ్రామదేవత మహంకాళి అమ్మవారు గుడి ఆలయ పునర్నిర్మాణము చేయడానికి భూమి పూజ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు,యూత్ సభ్యులు రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, తాంద్ర రాజు గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్,సతీష్ గౌడ్, క్రాంతి గౌడ్,తాంద్ర రాంచందర్ గౌడ్,బండారు మహేందర్ ముధిరాజ్,మన్నె సురేష్ ముధిరాజ్,నరేందర్ ముధిరాజ్,అశోక్ ముధిరాజ్,తాంద్ర జీతయ్య గౌడ్ పాల్గొన్నారు

# ఆలేరు ఆత్మీయుడు ఆకవరం జన్మదిన వేడుకలు





**మే 26- ప్రజా స్వేచ్ఛ ఆలేరు ప్రతినిధి**
మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు జన్మ దిన వేడుకలు సోమవారం ఆలేరులో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి కోసం,ప్రజలను చైతన్యం చేయడం కోసం నిరంతరం నిజాయితీగా పని చేస్తున్న గొప్ప సామాజిక సేవకుడు మోహన్ రావు అని కొనియాడారు.ప్రజల కోసం ఎల్లప్పుడూ పాటు పడే ప్రజా నాయకుడు ఆయనన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ సర్పంచ్ సందుల సురేష్,గాదె సోమిరెడ్డి,కోటగిరి ఆంజనేయులు,కోరుకొప్పుల మల్లేష్,పరశు రాములు, కుడుదుల యాదగిరి, జర్నలిస్టులు ఖుర్షీద్ పాషా,జూకంటి అనిల్, ఆరే భాను,దాసి శంకర్,ఎలిమినేటి నగేష్,చింతకింది వెంకటేష్,సిరిగిరి స్వామి,గాడిపల్లి ఉదయ్ కుమార్,ఏర్రోజు రాజు,బోడా శ్రీకాంత్,రమేష్,సంగు భూపతి,అజయ్ తదితరులు పాల్గొన్నారు

# గోవులను అక్రమంగా తరలించే వారిపై దృష్టి సారించండి...

**-ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడీ వేణు ప్రసాద్...**



**కరీంనగర్, మే 26- ప్రజా స్వేచ్ఛ**
కరీంనగర్ జిల్లాలో బక్రీద్ సందర్భంగా అక్రమంగా గోవులను తరలించే అవకాశం ఉందని, విచ్చలవిడిగ గోవులను వధించే వారిపై , క్రయవిక్రయాలు జరిపే వారిపై తగిన నిఘా ఉంచాలని బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు సోమిడి వేణు ప్రసాద్ సోమవారం రోజున జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. రాబోయే బక్రీద్ సందర్భంగా గోవులు, దూడలను పశు వైద్యుల , మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేకుండా, గోవుల ఆరోగ్య పరిస్థితి సమీక్షించకుండానే అక్రమంగా పశువులను వధించే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా గో దళారులు, గోమాంసవ్యాపారులు నియమ నిబంధనలు పాటించకుండా అక్రమంగా పశు వులను బలిస్తున్నారని పేర్కొన్నారు. గోవధపై కఠిన చట్టాలు ఉన్నప్పటికీ అమలు కావడంలేదని, దీంతో ఈ వ్యాపారం చేసేవారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై దృష్టి సారించి, అక్రమంగా గోవులను తరలించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సోమిడి వేణు ప్రసాద్ జిల్లా అధికారులను కోరారు.


# నేరేడు పండ్లు తింటే షుగర్ దూరం

**- నిపుణులు**

**మహేశ్వరం,మే 26- ప్రజా స్వేచ్ఛ**
ప్రతి రోజు ఉదయాన్నే ఖాళీ కడుపుతో నేరేడు పండ్లు తింటే ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండ్లను తినడం వల్ల జ్ఞాపకశక్తి మెరుగవుతుంది. బ్లడ్ షుగర్ లెవెల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. వీటిలో ఉండే విటమిన్ సి వల్ల హిమోగ్లోబిన్ పెరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. అయితే నేరేడు పండ్లను అధికంగా తినడం వల్ల జ్వరం, గొంతు సమస్యలు వస్తాయి. శ్వాస సమస్యలు వచ్చే అవకాశం కూడా ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు..

# ఆర్టీఐ చట్టం - ప్రజల అస్త్రంగా మారాలి

## నక్క కృష్ణ యాదవ్ ఆర్టీఐ మండల అధ్యక్షుడు



**మే 26- ప్రజా స్వేచ్ఛ పెద్దమందడి ప్రతినిధి**
సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ)పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పెద్దమందడి లో మాట్లాడారు సోమవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ లో మండల ఆర్టీఐ అధ్యక్షుడు నక్క కృష్ణ యాదవ్ మాట్లాడుతూప్రజాస్వామ్యంలో ఆర్టీఐ చట్టం ఒక శక్తివంతమైన ఆయుధంగా ఉండాలని, ప్రతి పౌరుడు దీన్ని వినియోగించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు ప్రజలు ప్రశ్నించే హక్కే ప్రజా స్వామ్యానికి ప్రాణం అనిఆర్టీఐ ద్వారా ప్రజలు ప్రభుత్వ అధికారులను సమాధానం చెప్పే బాధ్యతతో ఉంచవచ్చు, అని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలు,ఖర్చులు, నియామకాలు,పథకాల అమలు వంటి ఎన్నో అంశాలపై సమాచారం అడిగే హక్కు ప్రతి పౌరునికీ ఉందన్నారు.ఆర్టీఐ దరఖాస్తు చేయవచ్చిన కొన్ని ముఖ్య అంశాలుగా ఆయన పేర్కొన్నవి గ్రామ అభివృద్ధి పనుల ఖర్చులు, కాంట్రాక్టుల వివరాలు.ప్రభుత్వ పథకాల్లో లబ్ధిదారుల జాబితాలు. రేషన్,పింఛన్ లావాదేవీలు మరియు ఆలస్యం కారణాలు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ, ఎంపికైన అభ్యర్థుల వివరాలు. ఆరోగ్య కేంద్రాల్లో మందుల సరఫరా,వైద్య సిబ్బంది సమాచారం.ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల హాజరు,విద్యార్థుల నమోదు వివరాలు.భూముల రికార్డులు, పట్టాదారుల మార్పుల వివరాల పై ఆర్టీఐ వెయ్యొచ్చు అని తెలిపారు.ఆర్టీఐ దరఖాస్తు చేయాలంటే రూ10 ఫీజుతో సంబంధిత శాఖకి అర్జీ ఇవ్వవచ్చని తెలిపారు. బీపీఎల్ కార్డుదారులకు ఈ ఫీజు మినహాయింపు ఉంటుందన్నారు. తదుపరి చర్యలపై స్పష్టత ఆర్టిఐ దరఖాస్తు చేసిన తర్వాత సంబంధిత అధికారి 30 రోజుల్లో సమాచారం ఇవ్వాల్సి ఉంటుందని కృష్ణ యాదవ్ తెలిపారు.అయితే సమాధానం రాకపోతే పౌరులు ఇలా **కొనసాగవచ్చని వివరించారు:**
ఫస్ట్ అప్పీల్ - పై స్థాయి అధికారికి అప్పీల్ దాఖలు చేయాలి.
సెకండ్ అప్పీల్ - స్టేట్ లేదా సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషన్ వద్ద రెండో స్థాయి అప్పీల్ వేయవచ్చు.
శిక్షలు - అధికారుల నిర్లక్ష్యం లేదా మోసపూరితంగా సమాచారం.ఇవ్వకపోతే రోజుకు ?250 చొప్పున జరిమానా,గరిష్టంగా ?25,000 వరకు విధించవచ్చు.
ఆర్టీఐ చట్టం ప్రభుత్వ అధికారులను జవాబు దారులుగా మార్చే సాధనంగా పనిచేస్తుంది.ప్రజలు దీనిని ధైర్యంగా చట్టపరంగా వినియోగించాలి అని ఆయన వివరించారు.

# దయ్యాల కుటుంబమనే తెలంగాణ ప్రజలు తరిమికొట్టారు : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**మే 26- ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి**
కెసిఆర్ కుటుంబం దయ్యాల కుటుంబమేననీ అలాంటి కుటుంబం తెలంగాణ రాష్ట్ర ప్రజలను పాలించేందుకు అర్హత లేదని తరిమికొట్టారని ఈ విషయాన్ని కవిత గారు ఆలస్యంగా తెలుసుకున్నారని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సోమవారం అచ్చంపేట, కల్వకుర్తి, తలకొండపపల్లి, మండలం ఖానాపురం, గ్రామంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పర్యటనలో భాగంగా నిర్వహించిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ప్రారంభం, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ భవన ప్రారంభం కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు.నేడు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలో కుటుంబ పాలన కొనసాగించిన కేసీఆర్ కుటుంబం మరో హైడ్రామాలకు తెరలేపిందనీ.కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయంటూ కెసిఆర్ పార్టీ శ్రేణులను పట్టించుకోవడంలేదంటూ డైవర్ట్ పాలిటిక్స్ కు తెర లేపారని ఆయన విమర్శించారు.తెలంగాణ ప్రజలు మీది దయ్యాల పాలన అని తెలుసుకొనే... ఓడించి ఇంటికి పంపించారని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రతి మండలానికి నూతన విద్యుత్ ఉప కేంద్రాలు మంజూరు అవుతున్నాయని కుటుంబాలలో తగాదాలు పెట్టిన ధరణి పోర్టల్ ను బంగాళాఖాతంలో కలిపి, నేడు భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని దాంతో భూ సమస్యలున్న ప్రతి ఒక్కరికి సమస్యలు పరిష్కారం అవుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు.నిరుపేదలైన విద్యార్థులకు సైతం ఉన్నత విద్యను అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ రెసిడెన్షియల్ స్కూల్ల నిర్మాణాలు చేపడుతున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, డీసీసీబీ అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి,మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఓబేదుల్ల కోత్వాల్, నాయకులు పార్టీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సాదాబైనామా అప్లికేషన్లపై ఏం చేద్దాం..

## పాతవాటికే భూ భారతిలో పరిష్కారం..

**-తర్జనభర్జన పడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**
**-రెవెన్యూ సదస్సుల్లో భారీగా వస్తున్న సాదాబైనామా దరఖాస్తులు**
**-గత సర్కార్ లో పరిష్కారం కాక పెండింగ్లో ఉన్నవే 9.24 లక్షలు**
**-పాతవాటికి మాత్రమే పరిష్కారం చూపేలా భూ భారతి చట్టం**
**-కొత్తవి క్లియర్ చేయాలంటే చట్టంలో మార్పు తప్పదంటున్న ఆఫీసర్లు**





తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

**హైదరాబాద్ మే 26- ప్రజా స్వేచ్ఛ**
భూ భారతి కింద వివిధ భూ సమస్యలకు అప్లికేషన్లు తీ సుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగా వస్తున్న సాదా బైనామా దరఖాస్తులు సమస్యగా మారాయి. వాటికి ఎలా పరిష్కారం చూపాలన్న దానిపై తర్జనభర్జన పడుతున్నది. ధరణి పోర్టల్ లోని పెండింగ్ లో ఉన్న 9.24 లక్షల సాదాబై నామా దరఖాస్తులను మాత్రమే పరిష్కరించేందుకు భూభారతి చట్టంలో ప్రత్యేక నిబంధన చేర్చారు. ఇప్పుడు రెవెన్యూ సదస్సుల్లో అదే స్థాయిలో సాదాబైనామాలకు కొత్తగా అప్లికేషన్లు వస్తున్నా యి. ఇప్పటికే నిర్వహించిన పైలట్ సదస్సుల్లో సాదాబైనామాకు సంబంధించిన దరఖాస్తులే 30 శాతం దాకా వచ్చినట్లు తేలింది.
వచ్చే నెల రెండో తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించనుంది. వీటిల్లోనూ పెద్ద స్థాయిలో సాదాబై నామా దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. సాదాబైనామాలకు సంబంధించి పాతదరఖా స్తులకు మాత్రమే పరిష్కారం చూపుతామని భూభారతి చట్టంలో పొందుపర్చిన ప్రభుత్వం.. కొత్త సాదాబైనామా దరఖాస్తుల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని రైతులు ఎదురుచూస్తున్నారు.

**4 మండలాల్లోనే సాదాబైనామాలకు 3వేల అప్లికేషన్లు**
రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో భూ భారతి చట్టాన్ని తీసు కువచ్చింది. దీనికి సంబంధించిన అమలు మార్గదర్శకాలను గత నెలలో రిలీజ్ చేసింది. ఆ తర్వాత భూ భారతి చట్టం అమలు కోసం నేలకొండపల్లి, లింగంపేట, మద్దూర్, వెంకటాపూర్ను పైలట్ మండలాలుగా ఎంచుకున్నది.

**కొత్త అప్లికేషన్లపై ఏం చేద్దాం**
భూ సమస్యల పరిష్కారం కోసం ఈ మండలాల్లో రైతుల దగ్గర నుంచి అప్లికేషన్లు తీసుకున్నది. నాలుగు పైలట్ మండలాల్లోని 72 రెవెన్యూ గ్రామాల్లో ఏప్రిల్ 17 నుంచి 30 వరకు రెవెన్యూ సదస్సులను పూర్తిచేశారు. నాలుగు మండలాల్లో 11 వేలపైన దరఖాస్తులు వివిధ సమస్యలపై వస్తే... అందులో దాదాపు మూడు వేల అప్లికేషన్లు సాదా బైనామాలకు సంబంధించినవే ఉన్నాయి. ఇప్పుడు ఇంకో 28 మండలాల్లో రెవెన్యూ సదస్సులు ముగింపు దశకు చేరుకున్నాయి. వీటిల్లోనూ 30 శాతం అప్లికేషన్లు సాదాబైనామాల కిందవచ్చినవే ఉన్నాయి. ఇందులో గతంలో ఆన్ లైన్ లో తీసు కున్న పాత అప్లికేషన్లు కాకుండా కొత్తవే ఉన్నట్లు అధికారులు చెప్తున్నారు. కొత్త వాటిని పరిష్కరించే మార్గం లేకపోవడంతో ఇదే విషయాన్ని అధికారు లు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు తెలిసింది.

**ఐదేండ్ల నుంచి పెండింగ్!**
సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. 2020 నవంబర్ 10వరకు ఆన్లైన్ ద్వారా అప్లికేషన్లు తీసుకుంటే తొమ్మిది లక్షలకు పైగా అప్లికేషన్లు వచ్చాయి. అయితే అప్పటి ఆర్వోఆర్ (రికార్డ్స్ ఆఫ్ రైట్స్) చట్టంలో సాదాబైనామా అంశాన్ని పొందుపరచకపోవడం తో ఆ దరఖాస్తుల పరిష్కరం సాధ్యం కాలేదు. అప్లి కేషన్లపై హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో ప్రభుత్వం పెండింగ్ లో పెట్టింది

# రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ వాయిదా

-ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ఈనెల 30న సమావేశం
- రాహుల్‌తో కేసీ వేణుగోపాల్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ
- త్వరలో క్యాబినెట్ విస్తరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశాం : మహేశ్ కుమార్ గౌడ్
- ఒకట్రెండు రోజుల్లో కొత్త కార్యవర్గం ప్రకటన



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



**హైదరాబాద్, మే 26- ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్ర మంత్రివర్గం విస్తరణకు ముహూర్తం మరోసారి వాయిదా పడింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అందుబాటులో లేకపోవడంతో ఈ సమావేశాన్ని ఈనెల 30కి వాయిదా వేశారు. ప్రస్తుతం ప్రకృతి వైద్యం తీసుకుంటున్న ఖర్గే షెడ్యూల్ ప్రకారం సోమవారమే ఢిల్లీకి చేరుకోవాల్సి ఉండగా వైద్యుల సూచనల మేరకు ఆయన చికిత్స మరో రెండ్రోజులు కొనసాగనున్నట్టు ఏఐసీసీ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలో ఈనెల 30న ఖర్గే ఢిల్లీకి చేరుకోనున్నారు. దీంతో రెండ్రోజుల ఎదురుచూపుల తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి హైదరాబాద్‌కు వెనుదిరిగారు. సోమవారం సాయంత్రం అక్బర్ రోడ్‌లోని10 జన్‌పథ్‌లో రాహుల్ గాంధీతో పార్టీ వ్యవహారాల ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వేర్వేరుగా భేటీ అయ్యారు. తొలుత కేసీ వేణుగోపాల్ కేరళలోని నీలంబూర్ అసెంబ్లీ ఉప ఎన్నికకు సంబంధించి పార్టీ అభ్యర్థి ప్రకటనపై చర్చించారు. తెలంగాణ మంత్రివర్గ కూర్పుతో పాటు, పీసీసీ నూతన కార్యవర్గం అంశాలను రాహుల్‌కు వివరించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఐదు మంత్రి పదవులకు సంబంధించి ఏడుగురి పేర్లు చర్చలో ఉన్నట్టు తెలిసింది. అలాగే నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, తక్కువ సంఖ్యతో కూడిన పీసీసీ కార్యవర్గ జాబితాను సమర్పించారు. అనంతరం పీసీసీ చీఫ్ కుటుంబ సమేతంగా రాహుల్ గాంధీని కలిశారు. తర్వాత మహేశ్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. క్యాబినెట్ కూర్పు, పీసీసీ కార్యవర్గం, కవిత లేఖ, రాష్ట్రంలోని తాజా పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సాధ్యమైనంత త్వరగా క్యాబినెట్ విస్తరణ చేపట్టాలని, అందులో బీసీలకు రెండు పదవులు ఇవ్వాలని రాహుల్‌ని మహేశ్ కుమార్ గౌడ్ కోరినట్టు తెలిసింది. కార్యవర్గంలోనూ వర్కింగ్ ప్రెసిడెంట్లు, ఇతర పదవుల్లో బీసీలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

**క్యాబినెట్ విస్తరణ త్వరగా చేపట్టండి : పీసీసీ చీఫ్**
వీలైనంత త్వరగా క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని రాహుల్ గాంధీని కోరినట్టు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఇందుకు ఆయన సానుకూలంగా స్పందించారని అన్నారు. రాహుల్‌తో భేటీ అనంతరం 10 జనపథ్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అంశాలను రాహుల్ గాంధీకి వివరించినట్టు తెలిపారు. ఒకటి, రెండ్రోజుల్లో పీసీసీ కార్యవర్గం ప్రకటన ఉంటుంది' అని అన్నారు.


# మహేశ్వరం ఎసిపిగా నూతన బాధ్యతలు చేపట్టిన జానకి రెడ్డి




**మహేశ్వరం,మే 26- ప్రజా స్వేచ్ఛ**
రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్‌కు కొత్త అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఎసిపి)గా జానకి రెడ్డి బాధ్యతలు స్వీకరించారు.గతంలో సరూర్నగర్ సీఐగా సేవలందించిన ఆయన,తన సమర్ధవంతమైన సేవలతో మంచి పేరును సంపాదించారు.జానకి రెడ్డి పోలీస్ విభాగంలో నిజాయితీకి ప్రతీకగా నిలుస్తూ, నిబంధనల ప్రకారం కట్టుబాటుతో విధులు నిర్వహించడంలో ఖ్యాతి పొందారు.లా అండ్ ఆర్డర్ నిర్వహణలో ఆయనకు ఉన్న అనుభవం, న్యాయపరమైన నిర్ణయాల్లో మేధావితనం, రాజకీయ ఒత్తిళ్లకు తలవంచకుండా విధుల నిర్వహణపై ఆయనకు ఉన్న కట్టుబాటు ఎంతో ప్రశంసనీయమని పలువురు ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు అభిప్రాయపడ్డారు.

# తరుగుతో తంటాలు లారీకి 20 నుంచి 50 బ్యాగులు తరుగు

-కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రాజనగరం పిఏసిఎస్ రైతులు



**వనపర్తి,మే 26- ప్రజా స్వేచ్ఛ**
సోమవారం రాజనగరం పిఏసిఎస్ రైతులువరి ధాన్యాన్ని తూకం చేసిన వాటిని రైస్ మిల్లర్లకు తరలిస్తే అక్కడ ఒక లారీకి దాదాపు 20 నుండి 50 బ్యాగులు అక్రమంగా తరుగుగా తీసేసి రైతులకు ఎనలేని నష్టాన్ని కలిగించినందుకు ఆదివారం రాజనగరం పీఏసీఎస్ కు సంబంధించిన రైతులందరూ వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించి రైస్ మిల్లర్ల పై చర్యలు తీసుకోమని వినతిపత్రం ద్వారా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గొర్రెల కాపర్ల సంఘం అధ్యక్షులు కురుమూర్తి యాదవ్ మార్క్ఫ ఫెడ్ డైరెక్టర్ విజయకుమార్ ఎక్స కౌన్సిలర్ అలివేలు గోపాల్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అంజయ్య యూత్ అధ్యక్షుడు కరుణాకర్ కుమ్మరి సత్తి కొండన్న బిజెపి నాయకుడు రవి గుద్దేటి బాలస్వామి కందూరు వెంకటేష్ సిహెచ్ నాగన్న వడ్డే బాలరాజు వడ్డే రామచంద్ర వడ్డే రవి ఉమ్మాల నరేష్ రొట్టెల అభిషేక్ పెండేమ్ మన్యం, అఖిలపక్ష టౌన్ అధ్యక్షుడు రామస్వామి, తిరుపతయ్య,వంశీ నక్క కృష్ణయ్య,పెండెం అంజన్నయ్య, బుద్దన్న, రైతులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ

**హైదరాబాద్, మే 26- ప్రజా స్వేచ్ఛ**
ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు



నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించినఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి



**వనపర్తి,మే 26- ప్రజా స్వేచ్ఛ**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 22వ వార్డు భగత్ సింగ్ నగర్ చెందిన మహేశ్వరమ్మ కుమారుడు భరత్ కుమార్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఇట్టి విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు.తూడి మేఘా రెడ్డి ఇంటి దగ్గరికి వెల్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించిరూ. 5000ల ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం ఇచ్చారు. అనంతరం కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరపు నుండి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్,మాజీ కౌన్సిలర్స్ చీర్ల సత్యం సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు...

-ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం
- ఇందిరాజమ్మ రాజ్యంలో...
పేదవాడి కళ్ళల్లో ఆనందం
-కోళ్ల పడకల్ గ్రామంలోఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ ఘనంగా నిర్వహణ



**మహేశ్వరం,మే 26- ప్రజా స్వేచ్ఛ**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం,కోళ్ల పడకల్ గ్రామాలలో ఇందిరమ్మ 28 ఇండ్ల మంజూరు అయినవి అందులో భాగంగా 6 ఇండ్లకు ఈరోజు భూమి పూజ కార్యక్రమం సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నందిగామ నరసింహ,మాజీ సర్పంచ్ నందిగామ యాదయ్య,చేపంగి ప్రవీణ్,నాగుల పాండు,ఆవుల మాణిక్యం,సంగం భాస్కర్ గౌడ్,సోల్పేట అనంతరెడ్డి, జాల కృష్ణ,ఆవుల నరసింహ,కట్టెల శేఖర్ యూత్ అధ్యక్షుడు, నందిగామ జంగయ్య మరియు ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.ఎంపికైన లబ్ధిదారులతో కలిసి వారు భూమిపూజ కార్యక్రమాన్ని నిబంధనల ప్రకారం నిర్వహించారు.ఈ సందర్భంగా నందిగామ నరసింహ మాట్లాడుతూ,గత దశాబ్ద కాలంలో టీఆర్ఎస్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని,వారు తీవ్ర అన్యాయానికి గురయ్యారని విమర్శించారు.ప్రజల ఆకాంక్షలను నిలబెట్టే విధంగా,అర్హులైన పేదవారికి ఇండ్లను అందించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిబద్ధతతో చేపట్టింది,అని తెలిపారు.ఇండ్ల నిర్మాణం ద్వారా నిస్సహాయులకు జీవనాధారాన్ని కల్పించాలనే దృఢ సంకల్పంతో ఈ కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయని, కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు నిజమైన న్యాయం చేస్తుందని నందిగామ నరసింహ హామీ ఇచ్చారు.




# ప్రమోషన్ స్పీడ్ పెంచిన హరిహర వీరమల్లు టీం..

పవన్ కళ్యాణ్ సినిమాల కోసం ఆయన ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకి జూన్ 12వ తేదీన 'హరి హర వీరమల్లు థియేటర్లలోకి వస్తుంది. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, హిందీ, మలయాళ భాషలలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఈ చిత్రంకి సంబంధించిన పలు పోస్టర్స్, వీడియోస్ విడుదల చేయగా వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. చిత్రం నుండి రిలీజ్ అయిన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', పవర్ ఫుల్ 'అసుర హననం' సాంగ్స్ ఎంత ట్రెండ్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ఇప్పుడు హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్‌కి టైం ఫిక్స్ చేశారు. మే 28న ఉదయం 10:20 గంటలకు 'తార తార' పాట రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'ది సిజ్లింగ్ సింగిల్.. హరిహర వీరమల్లు నుంచి ఈ ఏడాది అత్యంత హాటెస్ట్ ట్రాక్ వినడానికి రెడీగా ఉండండి అంటూ సోషల్ మీడియా ద్వారా చెప్పుకొచ్చారు. ఇక 'హరి హర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించారు. బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్, 'డాకు మహారాజ్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాబి డియోల్ సైతం ఇందులో కీలక పాత్రలో కనిపించి మెప్పించనున్నారు. ఔరంగజేబు పాత్రలో ఆయన కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఇక హరిహర వీరమల్లు పవన్ కళ్యాణ్ తొలి పాన్ ఇండియా చిత్రం కాగా, అందులోనూ దొరలను దోచి పేదలకు న్యాయం చేసే రాబిన్ హుడ్ తరహా క్యారెక్టర్ చేస్తూ ఉండడంతో సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు ఉన్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రానికి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సౌత్, నార్త్‌లలో ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ముంబైలో చేసే ఈవెంట్‌కి పవన్ కళ్యాణ్, సల్మాన్ ఖాన్ తప్పకుండా హాజరు అవుతారని తెలుస్తుంది.




# అప్పుడే ఓటీటీలోకి సూర్య రెట్రో..

## రెస్పాన్స్ ఎలా ఉంటుందో మరి..?

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రాజెక్ట్ రెట్రో . సూర్య 44 గా వస్తోన్న ఈ మూవీకి కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయింది. రెట్రో ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది. ఈ మూవీ పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెట్రో తెలుగు, తమిళంతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది రెట్రో. థియాట్రికల్ రిలీజైన నెల వ్యవధిలో ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రం మరి ఎలాంటి స్పందన రాబట్టుకుందనేది చూడాలి. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మించిన ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేశాడు.




# అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్ గ్లింప్స్..

## మూవీ రిలీజ్ డేట్ కూడా చెప్పేశారుగా..!

టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారి సినిమాకు సీక్వెల్ గా జీ2(G2) కాగా, మరొకటి డెకాయిట్ . ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు.మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.

# ఆ స్మైల్ నాకెంతో ఇష్టం

ప్రస్తుతం ఇండియాలోని టాప్ హీరోయిన్లలో రష్మిక మందన్నా మొదటి వరుసలో ఉంటారు. ప్రస్తుతం రూపొందుతోన్న ప్రస్టేజియస్ సినిమాల్లో ఎక్కువ శాతం కథానాయిక రష్మికే. బాలీవుడ్‌లో సైతం ఈ అందాలభామ వైభవం ఓ రేంజ్‌లో వెలిగిపోతున్నది. ఎంత బిజీగా ఉన్నా సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు చేరుగానే ఉంటూ ఉంటుంది రష్మిక.రీసెంట్‌గా సోషల్ మీడియాలో వర్షాలపై ఆసక్తికరంగా ఓ పోస్ట్ పెట్టింది తను. 'వర్షాకాలం వచ్చేసింది. నిజానికి నాకు వర్షాకాలం అంటే ఇష్టం ఉండదు. ఎందుకంటే వర్షాల వల్ల పనులు మందగిస్తాయి. వర్క్ స్పీడ్‌గా జరగదు. అయితే.. వర్షం వచ్చే ముందు వచ్చే మట్టి వాసన అంటే మాత్రం నాకెంతో ఇష్టం. ఆ స్మెల్ వస్తే.. గుండెల నిండా పీల్చేసుకుంటా.' అంటూ పోస్ట్ చేసింది రష్మిక.





# ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా అంటున్న నెట్‌ఫ్లిక్స్..

ప్రేక్షకులకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో వినోదాన్నిఅందించేందుకు రెడీ అవుతోంది పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్. ఒకే వారంలో ముగ్గురు స్టార్ హీరోల సినిమాలను విడుదల చేస్తూ ఓటీటీ లవర్స్‌కు పసందైన వినోదాన్నిఅందించనుంది. నెట్‌ఫ్లిక్స్ ఈ వారం ముగ్గురు స్టార్ హీరోల సినిమాలను రిలీజ్ చేస్తుంది. వీటిలో ఒకటి సల్మాన్ ఖాన్, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం సికందర్. ఏఆర్ మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది.అదేవిధంగా నాని హీరోగా నటించిన ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ హిట్ 3. శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన ఈ మూవీ మే 29న తెలుగుతోపాటు పలు భాషల్లో విడుదల కానుంది. ఇక కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, పూజా హెగ్డే నటించిన రెట్రో కూడా నెట్‌ఫ్లిక్స్‌లో సందడి చేయనుంది. ఈ మూవీ మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెట్రో తెలుగు, తమిళంలో పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది. ఇక ఈ సినిమాను థియేటర్లలో చూడనివారు ఇంట్లోనే కూర్చొని చూడొచ్చన్నమాట. ఇంకేంటి వారంలోనే మూవీ లవర్స్‌కు పవర్ ప్యాక్డ్ ఎంటర్‌టైన్ మెంట్ ఉండబోతుందన్నమాట. హిట్ 3 మినహా రెట్రో, సికిందర్ థియేటర్లలోఇంప్రెస్ చేయలేకపోయినా ఓటీటీలో మాత్రం ప్రేక్షకులకు బ్యాక్ టు బ్యాక్ ఎంటర్‌టైన్ మెంట్ పక్కా అని మూడు సినిమాలతో నెట్ ఫ్లిక్స్ చెప్పకనే చెబుతోంది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492